# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
13-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 53

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





# 'నీట్'గా లీక్!

## మెడిసిన్ ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్

రెండు రోజుల ముందే వాట్సాప్ లో గెస్ పేపర్

180 ప్రశ్నలకు గాను 120 ప్రశ్నలు యథాతథంగా..

రాజస్థాన్ పోలీసుల దర్యాప్తులో సంచలన అంశాలు

పేపర్ లీకేజీ.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటోంది ఈ రుగ్మత. పరీక్ష ఎలాంటిదైనా.. ఎంతటి కఠినం అయినా.. లీకేజీ అనేది ఒక రోగంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతోంది. ఇప్పుడు ఏకంగా వైద్యవిద్యకు సైతం పాకింది. లక్షలాదిమంది విద్యార్థుల ఆశలపై నీట్ పేపర్ లీకేజీ నీళ్లు చల్లింది. సోషల్ మీడియాలో నీట్ ప్రశ్నాపత్రం హల్చల్ చేయడం హాట్ టాపిక్ అవుతోంది.

**క్రైమ్ మిర్రర్, న్యూఢిల్లీ :** మే 1న గెస్ పేపర్ వాట్సాప్ గ్రూపులో విపరీతంగా సర్క్యులేట్ అయినట్లు దర్యాప్తు సంస్థల విచారణలో తేలింది. సుమారు 410 ప్రశ్నలతో కూడిన ఈ ప్రశ్న పత్రం ముందే బయటకు రావడం..

మిగతా 3లో


# చెన్నారం చెరువులో చీకటి దందా...

## అనుమతుల ముసుగులో చెరువును కబళిస్తున్న మట్టి మాఫియా!

జిల్లాలోని మల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో సాగుతున్న, నల్లమట్టి దందా ఇప్పుడు పర్యావరణానికే కాక, సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. కేవలం ఐదు వేల మెట్రిక్ టన్నుల మట్టి తోలుకునేందుకు, తూతూమంత్రంగా అనుమతులు పొందిన విక్రమార్కులు, ఆ ముసుగులో చెరువు గర్భాన్ని ఛిద్రం చేస్తూ, వేల టన్నుల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.



- అధికారి బెదిరింపులు..నేత అండదండలు... అర్థరాత్రి వేళ యథేచ్ఛగా నల్లమట్టి దోపిడీ!
- ఖనిజ సంపదకు కన్నం.. గ్రామ రోడ్లు ధ్వంసం..మల్లేపల్లి మండలంలో ఆగని టిప్పర్ల దౌర్జన్యం!
- చీకటి దందాపై నిఘా ఏది? ఐదు వేల టన్నుల పర్మిషన్‌తో లక్షల టన్నుల మట్టి మాయం!
- చెన్నారం జలవనరు ఛిద్రం.. అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** పగలు, రాత్రి అనే తేడా లేకుండా సుమారు 15 భారీ టిప్పర్లు, ఊరి వీధుల గుండా ధూళిని వెదజల్లుతూ, అతి వేగంతో ప్రయాణిస్తుండటంతో, గ్రామస్థులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఈ ఓవర్ లోడ్ వాహనాల ధాటికి, కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన, రోడ్లు పగుళ్లు ఇచ్చి కుంగిపోతున్నాయి. గ్రామంలోని కొందరు బాధ్యతాయుత పౌరులు ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తే, సాక్షాత్తు రక్షణ కల్పించాల్సిన ఒక ప్రభుత్వ అధికారి, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను

మిగతా 2లో



# మౌనం వీడిన కేసీఆర్!

23 మంది సీనియర్ నేతలతో అత్యవసర సమావేశం

కీలక నిర్ణయాలు దిశగా గులాబీ బాస్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ యాక్టివ్ కానున్నారా? మౌనంగా ఉంటే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని భావిస్తున్నారా? అందుకే క్రియాశీలకం కానున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మంగళవారం

మిగతా 3లో



# బండి భగీరథ్‌కు నోటీసులు

- అతని మేనమామకు ఇచ్చిన పోలీసులు
- నేడు విచారణకు తీసుకురావాలని ఆదేశం
- పోక్సో కేసులో పోలీసుల దూకుడు
- భగీరథ్ స్నేహితుల వాంగ్మూలాల రికార్డు
- కేసులో అదనపు సెక్షన్ చేర్చిన అధికారులు
- పోక్సో సెక్షన 5(l) రెడ్‌విత 6 చేర్పు
- దోషిగా తేలితే 20 ఏళ్ల వరకు శిక్ష పడే అవకాశం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బుధవారం పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషనలో విచారణకు హాజరు కావాలంటూ భగీరథ్ కు నోటీసులు జారీ చేశారు. అయితే హైదరాబాద్‌లోని బండి సంజయ్ ఇంటి వద్ద నోటీసులు ఇవ్వడానికి పోలీసులు అక్కడికి వెళ్లగా.. అక్కడ ఎవరూ లేకపోవడంతో గోడకు అంటించారు. ఆపై కరీంనగర్‌లో ఉన్న

- మిగతా 3వ పేజీలో

# త్వరలో కేంద్ర క్యాబినెట్ విస్తరణ

ఈ నెలాఖరు లేదా జూన్ మొదటి వారంలో చేపట్టే అవకాశం

ఈసారి యువ నేతలు, మహిళలకు ప్రాధాన్యం



మిగతా 2లో



# స్థలం ఉంటే వెంటనే ఇల్లు

- హైదరాబాద్ వాసులకు సర్కారు శుభవార్త
- నెలాఖరులోగానే ఇల్లు మంజూరు చేస్తాం
- జూన 2న ఆదిలాబాద్‌లో రెండో విడత
- ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవం
- డబుల్ ఇళ్ల కేటాయింపునకు స్పెషల్ డ్రైవ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్‌లో సొంత స్థలం ఉండి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైతే.. అలాంటి వారికి ఈ నెల చివరిలోగా ఇల్లు మంజూరు చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి

మిగతా 2లో

# మంత్రి పొన్నం ప్రభాకర్ కులం కార్డ్!

బండి సంజయ్ కుమారుడి వివాదంలో తెలంగాణ మంత్రి హాట్ కామెంట్స్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో ె ఎట్టిన వ్యాఖ్యలు



# యాంకర్ శ్యామలను పక్కన పెట్టిన వైసీపీ!

- పార్టీ కోసం తన కెరీర్ ను పక్కన పెట్టిన బుల్లితెర నటి
- అధికార ప్రతినిధిగా అవకాశం
- గత కొన్ని నెలలుగా పార్టీ కార్యాలయానికి దూరం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** యాంకర్ శ్యామలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టిందా?



# టిడిపిలో యనమలకు కీలక బాధ్యతలు!

మహానాడులో తీర్మానాలు రూపొందించే అవకాశం

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతకు తగ్గని ప్రాధాన్యం

**క్రైమ్ మిర్రర్ ఏపీ బ్యూరో:** ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో యువతరం ఉరకలేస్తోంది. సీనియర్లు చాలామంది పక్కకు

# బండి భగీరథ్‌కు నోటీసులు



(మొదటి పేజీ తరువాయి)

భగీరథ్ మేనమామ వంశీకృష్ణ ఇంటికి వెళ్లి నోటీసులు ఆయనకు అందజేశారు. భగీరథ్‌ను వెంటబెట్టుకొని బుధవారం విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి డిజిటల్, భౌతిక సాక్ష్యాధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. కేసు విచారణ పర్యవేక్షణ అధికారి డీసీపీ రితిరాజ్ మంగళవారం మరోసారి బాధితురాలిని సైబరాబాద్ కమిషనరేట్ కు పిలిపించి మాట్లాడారు. ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసులో మరో అదరనపు సెక్షన్ ను చేర్చారు. తొలుత పోక్సో చట్టం సెక్షన 11 రెడ్‌విత 12, బీఎనఎస్ 74, 75 సెక్షన్లు పెట్టగా.. తాజాగా ఈ సెక్షన్లకు అదనంగా పోక్సో సెక్షన 5(1) రెడ్‌విత 6ను చేర్చారు. ఈ సెక్షన్ల ప్రకారం.. ముద్దాయి దోషిగా తేలితే సుమారు 20 ఏళ్ల వరకు శిక్ష పడే అవకాశాలున్నాయి.

**ఆ రాత్రి ఏం జరిగింది?**

గత ఏడాది డిసెంబరు 31వ తేదీ రాత్రి మొయినాబాద్‌లోని ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన భగీరథ్ స్నేహితుల వాంగ్మూలాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. భగీరథ్‌తోపాటు ఈ పార్టీలో పాల్గొన్న గౌరవ్, విశాల్, స్నేహ, శ్రియల వాంగ్మూలాలను నమోదు చేశారు. ఆ రోజు పార్టీలో ఏం జరిగిందనే విషయాలను తెలుసుకోవడంతోపాటు ఆరోపణల్ని ధ్రువీకరించుకునేందుకు సీన రీ కనస్ట్రక్షన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు తన కుమార్తె రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని బాధితురాలి తల్లి పేర్కొన్నందున.. ఎవరైనా వైద్యులను సంప్రదించారా? అనే విషయాలను పోలీసులు తెలుసుకుంటున్నారు.. ఇదిలా ఉండగా కేసు నమోదైన తర్వాత భగీరథ్ తన ఫోన్లను స్విచాఫ్ చేసుకోవడంతో అతడు ఎక్కడున్నాడో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, పలు బృందాలు అతని కోసం గాలిస్తున్నాయని చెబుతున్నారు.



# మౌనం వీడిన కేసీఆర్!

గులాబీ బాస్ కెసిఆర్ అధ్యక్షతన ఎర్రబెల్లి నివాసంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ముఖ్యమైన అంశాలపై చర్చించాలని కేసీఆర్ 23 మంది సీనియర్ నేతలకు సమాచారం ఇచ్చారు. దీంతో అందరూ హుటాహుటిన ఎర్రబెల్లి కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో పునర్నిర్మించే దిశగా కెసిఆర్ పక్క వ్యూహంతో ముందుకు సాగుతున్నారని తెలుస్తోంది. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు.. పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహం పై నేతలతో చర్చించినట్లు సమాచారం.

**పార్టీ పునర్నిర్మాణం పై ఫోకస్..**

ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీని పునర్నిర్మించే దిశగా అధినేత కెసిఆర్ ఆలోచనలు ఉన్నాయి. కీలకమైన ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు హాజరయ్యారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని పునర్నిర్మించే దిశగా కెసిఆర్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియ పై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో కంటే భిన్నంగా సాంకేతికతను జోడించి గ్రామాల వారీగా సభ్యత్వాలు పెంచాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కూడా ప్రయత్నించాలని నేతలకు కేసీఆర్ హితబోధ చేసినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల సమన్వయకర్తల నియామకం కూడా జరపాలని ఈ సమావేశంలో సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా.. ప్రతి కార్యకర్తకు అండగా ఉండేలా సంస్థ గత రక్షణ వ్యవస్థ బలోపేతం చేయాలని అధినేత కెసిఆర్ గట్టి నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**రాజకీయ వ్యూహం..**

రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా కేసీఆర్ పార్టీ నేతలతో చర్చలు జరిపారు. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలు.. ఇంకోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ఎండబడుతూ ముందుకు సాగాలై అని కెసిఆర్ పిలుపు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రైతు రుణమాఫీ విషయంలో జరుగుతున్న జాప్యం పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని కేసీఆర్ పిలుపునిచ్చినట్లు సమాచారం. ప్రధానంగా మారిన పరిస్థితుల నేపథ్యంలో.. రాజకీయంగా మరింత దూకుడు పెంచాలని కేసీఆర్ పార్టీ నేతలకు పిలుపు ఇచ్చారని తెలుస్తోంది. మొత్తానికైతే కెసిఆర్ యాక్టివ్ కావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. ఇది ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

## భద్రాచలంలో ఘనంగా హనుమాన్ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం మే 12:** హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో అనేక హనుమాన్ దేవాలయాలలో విశిష్ట పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీలోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికీ ఆకు పూజ నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.



# 'నీట్'గా లీక్!

(మొదటి పేజీ తరువాయి)

అందులో 120 కి పైగా ప్రశ్నలు అసలు ప్రశ్న పత్రంలో యధాతథంగా దిగడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఈ లీకేజీ హైదరాబాద్ కేంద్రంగా జరిగినట్లు అనుమానాలు బలపడుతున్నాయి. దీంతో నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**వాట్సాప్ గ్రూపులో..**

మే 1న ఈ గెస్ పేపర్ వాట్సాప్ గ్రూపులో వెలుగు చూసింది. సరిగ్గా నీట్ పరీక్షలకు రెండు రోజుల ముందే ఇది బయటపడింది. ఈ గెస్ పేపర్ చదివిన విద్యార్థులు సునాయా సంఘాన్ని భారీ మార్కులు సాధించే అవకాశం చిక్కింది. ఈ నీట్ పరీక్ష 180 ప్రశ్నలు గాను.. 120 ప్రశ్నలు ఎస్ పేపర్లో వెలుగు చూసినవే. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు చొప్పున.. గెస్ పేపర్లో వచ్చిన ప్రశ్నలకే 480 మార్కులు వచ్చే అవకాశం ఉంది వీటికి తోడు మరో 12 ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించగలిగితే 560 మార్కులతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందడం చాలా సులువు. కష్టపడి చదివేనా సామాన్య విద్యార్థులకు రావాల్సిన సీట్లను.. ఈ పేపర్ లీకేజీ తో అక్రమార్కులు తన్నుకు పోయే ప్రమాదం పొంచి ఉంది.

**స్పెషల్ ఆపరేషన్ లో వెలుగులోకి..**

జాతీయస్థాయిలో జరుగుతున్న ఈ నీట్ పరీక్షలకు సంబంధించి రాజస్థాన్ పోలీసులు లీకేజీ ని బయటపెట్టారు. స్పెషల్ ఆపరేషన్ లో భాగంగా ఈ లీకేజీ వెనక ఉన్న భారీ నెట్వర్క్ ను గుర్తించారు. మే 1న ఈ ప్రశ్న పత్రం హైదరాబాదు నుంచి రాజస్థాన్, కేరళలోని కోచింగ్ సెంటర్లకు చేరినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఒక్కో పేపర్ ను రెండు లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకు అమ్ముకున్నట్లు సమాచారం. పరీక్ష ముగిసిన నాలుగు రోజుల తర్వాత అంటే మే 7న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో వారు సీరియస్ గా స్పందించారు. అంతర్గత విచారణను వేగవంతం చేశారు. అయితే ఏకంగా నీట్ పరీక్షను సైతం లీ కులమయం చేయడం విమర్శలకు తావిస్తోంది. దీంతో నీట్ పరీక్షను రద్దుచేసి కొత్తగా నిర్వహించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

# మానవత్వానికి ప్రతి రూపాలు నర్సులు

**ఆదిత్య ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం.**

**నర్సుల సేవలను కొనియాడిన డాక్టర్ శ్రీలతచంద్ర**



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** ?బిన్ రెడ్డి తెలంగాణ చౌరస్తాలోని ఆదిత్య హాస్పిటల్‌లో, ప్రపంచ నర్సుల దినోత్సవ వేడుకలు డాక్టర్ శ్రీలత చంద్ర నేతృత్వంలో అత్యంత వైభవంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. వైద్య రంగంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిదని, రోగి కోలుకోవడంలో డాక్టర్ ఇచ్చే మందుల కంటే నర్సులు చూపే ఆత్మీయత, అందించే సేవలే కీలకమని ప్రశంసించారు. నిరంతరం రోగుల సంరక్షణలో నిమగ్నమై, తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి, రాత్రింబవళ్లు శ్రమిస్తున్న నర్సులందరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హాస్పిటల్‌లో పనిచేస్తున్న నర్సులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి, పూలగుచ్ఛాలు అందజేసి డాక్టర్ శ్రీలత వారి సేవలను గుర్తు చేశారు. ఆసుపత్రి ప్రాంగణం అంతా నర్సుల నినాదాలతో, కేక్ కటింగ్ వేడుకలతో కోలాహలంగా మారగా, సేవలో తరించే నర్సులే సమాజానికి నిజమైన ఆరోగ్య ప్రదాతలని, వారి త్యాగనిరతికి ప్రతి ఒక్కరూ సెల్యూట్ చేయాలని శ్రీలత చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నర్సులలో కొత్త ఉత్తేజాన్ని నింపడమే కాకుండా, వారి వృత్తి పట్ల గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసింది.

# సారంగపల్లిలో పోలీసుల ప్రత్యేక తనిఖీలు

## 35 వాహనాలు సీజ్.. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**మందమర్రి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** బెల్లంపల్లి ఏసిపి వి. కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో మందమర్రి పోలీసులు మంగళవారం సాయంత్రం ఆకస్మిక కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో పోలీసులు భద్రత తనిఖీలు నిర్వహించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 35 మోటార్ సైకిళ్లు, ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పోలీసులు హెచ్చరించారు.తనిఖీల అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. లాటరీలు, బ్యాంకు ఖాతాలు బ్లాక్ అయ్యాయని చెబుతూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. (ఓటిపి) లు, వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పరాదన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.సైబర్ మోసాలకు గురై డబ్బులు కోల్పోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే 100కు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని, ప్రతి ఒక్కరూ వాటి ఏర్పాటుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ పర్స రమేష్, మందమర్రి ఎస్ఐ జి. నరేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్‌తో పాటు 25 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

**రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ వి. రాములు ఆదేశం**



**మందమర్రి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జైపూర్ మండలం ఇందారంలోని జయలక్ష్మి రైస్ మిల్లు, మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆయన సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన ధాన్యాన్ని రైస్ మిల్లులు ఆలస్యం చేయకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు కూడా నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యక పూజలలో, భజన కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం కమిటీ సభ్యులు ప్రేమకుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, బండారు ప్రసన్నాంజనీయలు, తుంగం శ్రీనివాస్ రావు, బొల్లి శ్రీనివాస్ రావు, పవన్, తుంగ రామారావు, జల్ల రవి, ఆర్.జగన్నాథం, మధు, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్




# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు !

సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగి పోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు. ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు.

ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి.

ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయ.

# సింహాసనం వైపు చూపు.. మురికివాడల వైపు వీపు!

**భారతదేశంలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒక అద్భుతమైన మహోత్సవం జరుగుతుంది. అది ఒక రాజకీయ జాతర. రోడ్లు రంగురంగుల జెండాలతో, తోరణాలతో పెళ్ళి పందిరిని తలపిస్తాయి. గ్రామాల గుండెల్లో, రచ్చబండల దగ్గర నాయకుల గంభీరమైన ప్రసంగాలు మారుమ్రోగుతాయి. నిన్నటి దాకా కన్నెత్తి చూడని వారు, నేడు పేద మనుషుల గుమ్మం ముందు వంగి వంగి నమస్కారాలు చేస్తారు. బురదలో ఉన్న చేతులను ఆత్మీయంగా హత్తుకుంటారు. అయితే, ఈ దృశ్యాలన్నీ ఒక సినిమా సెట్టింగ్ లాంటివి. ఓటు ముద్ర పడిన మరుక్షణమే ఆ సెట్టింగ్ కూలిపోతుంది. ఆ మాటలు గాలిలో కలిసిపోతాయి, ఆ నమస్కారాలు జ్ఞాపకాలలోంచి చెరిగిపోతాయి.**

మళ్ళీ ఐదేళ్ల వరకు ఆ నాయకుడు తిరిగి చూడటానికి రారు. ఇది ఒక్క రాష్ట్రానికో, ఒక్క పార్టీకో పరిమితమైన సమస్య కాదు ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో వేళ్ళూనుకున్న ఒక దీర్ఘకాలిక వ్యాధి.ఎన్నికల నగారా మోగగానే, మురికివాడల్లోని నీళ్ళ సమస్యలు, డ్రైనేజీ కష్టాలు నాయకులకు గుర్తొస్తాయి. రైతు అప్పుల మాఫీ చేస్తామని, కార్మికులకు కనీస వేతనాలు పెంచుతామని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీల మీద హామీలు కురుస్తాయి. ఈ మాటల హోరు ఎంత గట్టిగా ఉంటుందంటే, ముప్పై ఏళ్లుగా ఏమీ మారని ఆ పేదవాడు కూడా ఈసారి మాత్రం నిజంగానే ఏదో మారుతుంది అని నమ్ముతాడు. ఈ నమ్మకమే అతని అతిపెద్ద బలహీనత. నిజానికి, ఆ నమ్మకమే రాజకీయ వ్యవస్థ సదా వినియోగించుకుంటున్న అతిపెద్ద ఆయుధం.ఓటు అనే శక్తివంతమైన ఆయుధం పేద మనిషి చేతిలో ఉన్నంత వరకే అతనికి ఈ రాజ్యాంగంలో విలువ ఉంటుంది ఆ ఓటు పడిన తర్వాత అతడు మళ్ళీ నిరాదరణకు గురయ్యే ఒక సామాన్య అనామకుడు. ఎన్నికలు అనే పదాన్ని ఇప్పుడు మనం ఒక రొమాంటిక్ కోణంలో చూడటం మానేయాలి. అవి నిజంగా ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబాలు కావు. అవి ఒక భారీ రాజకీయ వ్యాపారానికి వేదికలు. ఈ సంతలో పేద మనిషి కేవలం అమ్మబడే ఒక సరుకు మాత్రమే. ఒక్కో ఓటుకు వందో, ఐదు వందలో ముడతాయి. ఆ పేద మనిషి కూడా ఆ నగదును తీసుకోవడానికి వెనుకాడడు. ఎందుకంటే, ఆ రాత్రి అతని ఇంట్లో పొయ్యి వెలగాలి, పిల్లల ఆకలి తీరాలి. కానీ, ఆ కొద్దిపాటి సొమ్ముతో అతడు తన ఐదేళ్ల భవిష్యత్తును, తన రాజకీయ హక్కులను తాకట్టు పెడుతున్నాడని ఆకలి బాధలో మర్చిపోతాడు. అతని ఓటు ఒక రాతి నేల మీద పడ్డ గింజ లాంటిది అది మొలకెత్తదు, ఎప్పటికీ ఫలాలను ఇవ్వదు.నాయకులు ఎన్నికల వేళ మాత్రమే పేదవాడి గడప తొక్కుతారు. వంట ఇళ్ళలోకి వెళ్లి కూర్చుంటారు, చిన్నారుల తలలు నిమురుతారు, ముసలి అవ్వలకు చీరలు పంచుతారు. కానీ ఇదంతా అభిమానం అనుకుంటే పొరపాటే. ఇది పక్కా వ్యాపార పెట్టుబడి. ఓటు అనే లాభం గడించేందుకు వారు వేసే ముందస్తు ఎత్తుగడ. ఫలితాలు వచ్చి గెలిచిన తర్వాత, ఆ నాయకులు మరో ప్రపంచంలోకి అడుగుపెడతారు. వారి జీవితం ఏసీ కార్లు, ఐదు నక్షత్రాల హోటళ్ళు, మెరిసిపోయే నగర భవంతులతో నిండిపోతుంది. ఆ గెలిచిన నాయకుడికి, గెలిపించిన పేదవాడికి మధ్య ఉన్న ఈ అగాధమే మన వ్యవస్థలోని వైఫల్యానికి నిదర్శనం.

నిజంగా మన దేశంలో మార్పు వస్తుందా? జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీసూ) వంటి నివేదికలు చూస్తే గుండె తరుక్కుపోతుంది. భారతదేశంలో నేటికీ 20 కోట్లకు పైగా జనాభా సరైన ఆహారం దొరకని 'ఆహార అభద్రత'తో జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై అప్పుల భారం అక్షరాలా 22 లక్షల కోట్లు దాటింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత ఇంకా 8-10% మధ్యే కొట్టుమిట్టాడుతోంది. పార్టీలు మారుతున్నాయి, ప్రధానులు, ముఖ్యమంత్రులు మారుతున్నారు, కానీ ఈ అంకెలు మాత్రం దిగిరావడం లేదు.పేదల జీవితాలు ఎన్నికల తర్వాత మరుగున పడిపోవడం అనేది అనుకోకుండా జరిగేది కాదు. అది ఒక లోతైన రాజకీయ వ్యూహం. ఎందుకంటే, ఒక పేదవాడి సమస్యలు నిజంగా శాశ్వతంగా పరిష్కరింపబడితే, అతను మళ్ళీ 'ఓటు బ్యాంకు'గా మిగలడు. అతని ఆకలి, నిరుద్యోగం, అవిద్యే ఆ రాజకీయ నాయకుడి గెలుపుకు పునాదులు. ఈ కష్టాలు తీరి పేదవాడు ఆర్థికంగా స్వతంత్రుడైతే, అతను నాయకుడి వెనుక తిరగడు, ప్రశ్నించడం మొదలుపెడతాడు. ప్రశ్నించే గొంతుక రాజకీయ వ్యవస్థకు ఎప్పుడూ ప్రమాదకరమే. అందుకే, వ్యవస్థ అతన్ని ఎప్పటికీ పేదరికంలోనే ఉంచాలని కోరుకుంటుంది.దీన్ని మరింత పచ్చిగా చెప్పాలంటే పేదరికం అనేది ఒక రాజకీయ వనరు. ఉచిత పథకాలు వస్తాయి, కానీ అవి పేదరికాన్ని నిర్మూలించే ఉద్దేశంతో రావు. అవి కేవలం పేదవాడిని ప్రభుత్వంపై ఆధారపడేలా చేయడానికి మాత్రమే రూపొందించబడతాయి. ఉచితంగా బియ్యం ఇస్తారు కానీ, ఆ బియ్యాన్ని పండించే రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వరు. నగదు బదిలీ చేస్తారు కానీ, ఆ ఊళ్ళో పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు ఇవ్వరు. ఇది సహాయం కాదు, ఇది ఒక రకమైన నియంత్రణ (Control).ఉచిత పథకం తాత్కాలికంగా కడుపు నింపవచ్చు .కానీ అది మనిషిలో ఉండే స్వతంత్రంగా ఎదగాలనే స్వప్నాన్ని చంపేస్తుంది.గత రెండు దశాబ్దాలుగా మనం ఎన్నో పథకాలను చూశాం. పేర్లు మారుతుంటాయి, ప్రకటనల్లో ఫోటోలు మారుతుంటాయి, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి యథాతథం. ఆవాస్ యోజన అన్నా, ఇందిరమ్మ ఇళ్లు అన్నా ఆ పైకప్పు లేని పేదవాడికి ఒరిగింది తక్కువే. రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాలు పంపిణీలో లోపాల వల్ల నిజమైన కౌలు రైతుకు చేరడం లేదు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, ఆసుపత్రుల్లో మందుల లేమి వంటి మౌలిక సమస్యలను పరిష్కరించకుండా, కేవలం అకౌంట్లో డబ్బులు వేసి చేతులు దులుపుకోవడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనం ఉండదు. ఒక పేద రైతు బిడ్డకు నాణ్యమైన విద్య, వైద్యం అందించకపోవడం అంటే ఆ కుటుంబాన్ని మళ్ళీ ఐదేళ్ల తర్వాత వాగ్దానాల కోసం వేచి చూసేలా చేయడమే. ఈ క్రమంలో మీడియా పాత్రను కూడా మనం తప్పుబట్టక తప్పదు. ఎన్నికల ముందు రైతు ఆత్మహత్యల మీద, పేదల కష్టాల మీద గంటల తరబడి చర్చలు నడుస్తాయి. అప్పుడు పేదవాడు సెలబ్రిటీ అవుతాడు. కానీ ఓటింగ్ పూర్తయ్యాక, ఆ కెమెరాలు ఆ గ్రామాల వైపు వెళ్ళవు. ఆ ఆత్మహత్య చేసుకున్న రైతు భార్య కూలీ పనులకి ఎలా వెళ్తోంది? ఆ పిల్లలు బడికి వెళ్తున్నారా లేదా? అన్న విషయాలు టీఆర్పీ (౨౨ా) తెచ్చిపెట్టవు. మీడియా కూడా రాజకీయ ప్రకటనల రాబడి కోసం పేదల గొంతును నొక్కేస్తోంది.మరోవైపు, విద్యా వ్యవస్థ కూడా పేదవాడిని చైతన్యవంతుడిని చేయడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవు. పాఠ్యపుస్తకాల్లో మన హక్కుల గురించి, ప్రశ్నించే తత్వం గురించి ఉండదు. పేదవాడికి తన రాజ్యాంగ హక్కులు తెలియకపోవడమే ఈ వ్యవస్థ సాధించిన విజయం. ఒక తరం మోసపోతే, ఆ తర్వాతి తరం చదువుకొని మేల్కొనాలి. కానీ ఇక్కడ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం ద్వారా వారసత్వ పేదరికాన్ని, వారసత్వ మోసాన్ని కొనసాగిస్తున్నారు.మన రాజ్యాంగం పేదలకు సమానత్వం, గౌరవం కల్పించింది. 75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో అక్షరాస్యత పెరిగింది, ఆయుర్దాయం పెరిగింది.ఇది నిజం. కానీ, అట్టడుగున ఉన్న పేదవాడికి, పైన ఉన్న 1% సంపన్నుడికి మధ్య ఉన్న వ్యత్యాసం ఆకాశమంత పెరిగింది. దేశ సంపదలో మెజారిటీ భాగం కేవలం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. ఇది కేవలం ఆర్థిక వైఫల్యం కాదు, ఇది మన ప్రజాస్వామ్య నైతిక వైఫల్యం.ఈ విశ్లేషణ కేవలం నిరాశను పంచడానికి కాదు. చీకటి ఎంత దట్టంగా ఉన్నా, అక్కడక్కడ చిన్న వెలుగులు కనిపిస్తూనే ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో నిజాయితీగా పని చేసే సర్పంచులు, పేద పిల్లల చదువు కోసం తపించే స్వచ్ఛంద సంస్థలు, నిజాలను నిర్భయంగా రాసే యువ పాత్రికేయులు మనకు ఆశను కలిగిస్తున్నారు. ఈ వెలుతురు చిన్నదే కావొచ్చు, కానీ అది నిజమైనది.వ్యవస్థాగత మార్పు రావాలంటే మూడు ప్రధాన మార్పులు జరగాలి.పేద మనిషి తన ఓటును నగదుకు అమ్మకూడదని, అది తన తలరాతను మార్చే శక్తి అని గ్రహించాలి.నాయకులు ఇచ్చిన ప్రతి హామీపై ప్రజల నుంచి ఆడిట్ జరగాలి. గెలిచిన తర్వాత వారు ఏం చేశారో గ్రామానికో బుక్ లెట్ విడుదల చేసే విధానం రావాలి. కార్పొరేట్ శక్తుల చేతుల్లో కాకుండా, సామాన్యుడి కష్టాలను ప్రతిబింబించే మీడియా సంస్కృతి బలోపేతం కావాలి.చివరగా పేదల జీవితాలు ఎన్నికల తర్వాత మరచిపోవడానికి ప్రధాన కారణం వారికి గొంతు లేకపోవడమే. వారి సమస్యలకు సరైన ప్రతిధ్వని లభించకపోవడమే. ఈ వ్యాసం ఆ నిశ్శబ్దాన్ని ఒక్క క్షణమైనా ప్రశ్నించగలిగితే, అదే ఒక గొప్ప ఆరంభం. ప్రయాణం సుదీర్ఘమైనదే కావచ్చు, కానీ ప్రతి పెద్ద మార్పు ఒక చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. మన ప్రజాస్వామ్యం కేవలం ఓట్ల పండుగగా కాకుండా, పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపే నిజమైన ప్రజా స్వామ్యంగా మారాలని ఆశిద్దాం.





డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# వ్యక్తిగత హక్కులకు భంగం

## అనుమతి లేకుండా పేరు, ఫోటోల వాడకం

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నటుడు నాగార్జున

న్యూఢిల్లీ,మే12: తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ ఢిల్లీ హైకోర్టును సినీ నటుడు అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా పేరు, ఫొటోలను వాడుకుంటున్నారని హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఓ బట్టల వ్యాపారి దుస్తులపై తన చిత్రాలు, పేరు వాడుతున్నాడని కోర్టు దృష్టికి నాగార్జున తీసుకెళ్లారు. ఈ కేసుపై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం సదరు వ్యాపారిపై సీరియస్ అయ్యింది. నాగార్జున టీ షర్టులు మీరెలా అమ్ముతారంటూ వ్యాపారిని హైకోర్టు ప్రశ్నించింది. ఫొటోలను వాణిజ్యపరంగా వాడుకునే అధికారం మీకు ఎవరిచ్చారంటూ కోర్టు నిలదీసింది. తొలుత వ్యాపారి తరపు న్యాయవాది శృతి అయ్యర్ వాదనలు వినిపిస్తూ 'ది ఘోస్ట్' సినిమాకు తాము అధికారిక మర్చండైజింగ్ భాగస్వాములమని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి తమకు కేసు నుంచి మినహాయింపు ఇవ్వాలని అభ్యర్థించారు. ఓ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా ప్రొడక్షన్ హౌస్‌తో తమకు ఒప్పందం ఉందని.. నాగార్జున స్వయంగా ఆ వస్తువులను ప్రమోట్ చేశారని స్పష్టం చేశారు. దీనిపై నాగార్జున తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒప్పంద పత్రాలు అడిగినప్పటికీ సమర్పించ లేదని, కోర్టుకు ఇచ్చిన ఈ-మెయిల్ కాపీలు సైతం అసంపూర్ణంగా ఉన్నాయని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చివరికి, ఈ వ్యవహారంలో తమకు నాగార్జునతో కానీ, సంబంధిత నిర్మాణ సంస్థతో కానీ ఎటువంటి ప్రత్యక్ష ఒప్పందం లేదని న్యాయస్థానం ముందు వ్యాపారి అంగీకరించారు. ఈ వాదనలపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. నాగార్జున, ప్రొడక్షన్ హౌస్‌తో ప్రత్యక్ష ఒప్పందం లేదని మీరే అంగీకరిస్తున్నప్పుడు.. టీ షర్టులను విక్రయించే చట్టబద్ధత ఎక్కడి నుంచి వచ్చిందని సీరియస్ అయ్యింది. అనంతరం తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది.

# చట్టానికి నా కొడుకు అతీతుడేమీ కాదు

## కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

కరీంనగర్,మే12(ఆర్ఎన్ఎ): తన కుమారుడు బండి భగీరథ్‌ను నేరస్థుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆవేదన చెందారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని చెప్పారు. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో సంజయ్ స్పందించారు. ఏ తప్పూ చేయలేదని నా కుమారుడు చెబుతున్నాడు. అతడిని నేను సమర్థించడం లేదు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తా. కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తాం. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. నా కుమారుడిపై దాడిని చూసి కన్నపేగు తల్లడిల్లుతోంది.. డిప్రెషన్‌లోకి పోతోంది. నేను బాధపడుతున్నానని ప్రత్యర్థులు అనుకుంటున్నారు. నేనెప్పుడూ బాధపడను. కుట్రలు, కుతంత్రాలు చేసిన వారితో పాటు నా కుటుంబం, నా పార్టీని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. చట్టం అందరికీ ఒక్కటేనని, తన కొడుకైనా మరెవరైనా తప్పు చేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

# భగీరథకు సిట్ నోటీసులు

## నేడు విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్:కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# బండి సంజయ్ కుమారునిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారునిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. అధికార అండదండలు ఉన్నాయనే ధైర్యంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అలాగే ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కేంద్ర మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ప్రవర్తన కారణంగా ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింటోందని, మహిళల భద్రతపై ప్రజల్లో ఆందోళన పెరుగుతోందని పేర్కొన్నారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళా ఫిర్యాదులపై వేగంగా స్పందించే ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలో మహిళల పట్ల గౌరవం పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, కొండల్ యాదవ్, గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలను ఆహ్వానించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రాజేష్‌యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ రాజేష్‌యాదవ్ వారి సొంత భూమిలో అమ్మవారి దేవాలయాన్ని నిర్మించారు. వేదపండితులు మంత్రాల సాక్షిగా బుధవారం జరగనున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరుకావాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ శాసన సభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి.సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి.రమేష్‌ముదిరాజ్, నోముల రాముయాదవ్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయంలో

# జయంతి ఉత్సవాలు

**చౌటుప్పల్,మే12, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రం 9వ వార్డులో గల శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సుప్రభాత సేవ, గణపతి పూజ, అభిషేకం వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి పల్లకి సేవ శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, దేవాలయ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి , దేవాలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, దేవాలయ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి,కౌన్సిలర్లు కోసనం రాకేష్ రెడ్డి, దేప



రమ్యరాజు, పిల్లలమర్రి మధుసూదన్, దేవాలయ ఉపాధ్యక్షులు అనమోని చంద్రయ్య, కలకుంట్ల శివకుమార్, పోలోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి యన్నం బాలరాజు, కోశాధికారి సామిడి రాఘవరెడ్డి, కమిటీ ప్రతినిధులు గుజ్జుల లక్ష్మణ్, సుంకి రవికుమార్, కర్నాటి జనార్ధన్, ఎం భాస్కర్ గుప్త, మెండే మల్లేష్, గుర్రం బాలరాజు, మారగోని మహేష్, చింతల పరమేష్, ముత్యాల మోహన్ రెడ్డి, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, నల్ల జంగయ్య, ముత్యాల హనుమంత్ రెడ్డి, వర్కంటి రాజు చంద్రం, బొడిగె బాలకృష్ణ, దండా అరుణ్ కుమార్, బొబ్బిళ్ళ మురళి, పి శ్రీధర్ బాబు, అడుగు మల్లేశం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




### రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని క్రీడా ప్రాంగణాలు, పార్కులను సందర్శించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న క్రీడా ప్రాంగణాలు, పార్కులను మంగళవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ప్రజలకు మెరుగైన క్రీడా, వినోద సదుపాయాలు కల్పించే దిశగా అనువైన ప్రదేశాలను గుర్తించి, తదుపరి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఆయా ప్రాంగణాల పరిస్థితులను పరిశీలించి, అభివృద్ధి చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు మరింత మెరుగైన క్రీడా వసతులు, పచ్చదనం కలిగిన కల్పించే లక్ష్యంతో రాజేంద్రనగర్ జోన్‌లో పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ధాత్రి హుడా కాలనీలో ఉన్న ఏడు వేల గజాల స్థలంలో ప్లే గ్రౌండ్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఎస్ఈ నరేందర్‌గౌడ్, డిఈఈ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**




### వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. పిఎం శ్రీ శివరాంపల్లి పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమాలను మంగళవారం ఆయన ఆకస్మికంతా తనిఖీ చేశారు. విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో భాగంగా స్పోర్ట్స్, డ్రాయింగ్ అండ్ ఆర్ట్స్, పాటలు, పోటీలు, డ్యాన్స్ ప్రాక్టీస్ ఉచిత శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థుల రెమిడియల్ క్లాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీదేవి, టి.మహేశ్వరి, ఎస్.సిద్ధయ్య, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

### ఎలుకలు, పందికొక్కులు డ్రైనేజీల్లో మట్టి తవ్వి ఇబ్బందులు సృష్టిస్తున్నాయి


**హైదర్షాకోట్ భాగ్యనగర్ కాలనీ ప్రెసిడెంట్ పీసీజీ చారి**



**గండిపేట(క్రైం మిర్రర్):** డ్రైనేజీ నీరు వెల్లకుండా ఎలుకలు, పందికొక్కులు మట్టిని తవ్వుతున్నాయని హైదర్షాకోట్ భాగ్యగనర్ కాలనీ ప్రెసిడెంట్ పీసీజీ చారి అన్నారు. కాలనీలో ఎలుకలు, పందికొక్కులు ?ర్డై నేజీ మ్యాన్‌హోల్స్‌ను తవ్వి మట్టితో నింపి మురుగు నీటిని వరదలుగా రోడ్లపైకి వచ్చే విధంగా చేస్తున్నాయని ఆ మ్యాణ్‌హోల్ సరైన పద్ధతిలో సిమెంటు, కంకరతో వేయకపోవడంతో ఎలుకలకు మట్టి తోడే విధంగా ఏర్పడ్డాయన్నారు. మురుగు నీటిని పైపుల ద్వారా వెళ్లేటట్టు చేసినా మళ్లి వారంలో ఎలుకలు మట్టిని తోడేస్తున్నాయన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజలు రోడ్లపై వెళ్లేటప్పుడు ఆ దుర్గంధాన్ని సహించకలేపోతున్నారన్నారు. సమస్యను పరిశీలించి పరిష్కరించాలని రాజే ంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి ఆ మ్యాన్‌హోల్‌ను పునర్నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విశ్వనాథం, సురేందర్, కౌశిక్ తదితరులున్నారు.

### హనుమంతుడి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హనుమాన్ జన్మదినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుద్వేల్ గ్రీన్ సిటీ, నార్సింగి, మంచిరేవుల గ్రామం, డివిజన్ పరిధిలోని దేవాలయాలలో శ్రీ మహావీర పవనసుత హనుమాన్ శ్రీ భక్త వీరాంజనేయ ఆస్వామి దేవాలయంలో వేడుకలు జరిగాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం... ఇద్దరు డ్రైవర్లు సజీవ దహనం





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మేకల తండా శివారులో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఏకలవ్య నర్సరీ సమీపంలో వరంగల్--ఖమ్మం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక లారీ ఆలుగడ్డ లోడుతో వస్తుండగా, మరో లారీ బొగ్గు లోడుతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఢీకొన్న వెంటనే రెండు వాహనాలకు మంటలు అంటుకోవడంతో లారీ డ్రైవర్లు ఇద్దరూ సజీవ దహనం అయ్యారు. ప్రమాద తీవ్రత కారణంగా మంటలు భారీగా ఎగిసిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఇద్దరు క్లీనర్లకు స్వల్ప గాయాలు కాగా, వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ప్రమాదం కారణంగా కొంతసేపు వరంగల్--ఖమ్మం రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## అక్రమంగా తరలిస్తున్న గోవులు పట్టివేత

**చౌటుప్పల్,మే 12,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మీదుగా హైదరాబాదుకు అక్రమంగా గోవులను తరలిస్తున్న ఓ వివాహనాన్ని చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... ఈనెల 12వ తేదీ మంగళవారం పోలీసులు పెట్రోల్ మొబైల్-01 విధులు నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పంతంగి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు సుమారు ఉదయం 4:30 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా డీసీఎం నెంబర్ టీఎస్ 12 యుడి 6308 నెంబర్ గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 10-ఆవులు, 04-ఎద్దులు, 04-మగ దూడలు, 05-ఆడ దూడలు లతో కలిపి మొత్తం 23 పశువులు ఉన్నట్లు తెలిపారు. డ్రైవర్ ను విచారించగా రమావత్ శరత్ కుమార్( 25) చెన్నారెడ్డి గూడెం, మంచాల మండలం,రంగారెడ్డి జిల్లా కు చెందినట్లు తెలిపారు. పశు వులను దాసరి వీరబాబు అను అతని ఆదేశాల మేరకు జగ్గంపేట సంతలో కొనుగోలు చేసి హైదరాబాదుకు తరలిస్తున్నట్టు తెలిపారు.డీసీఎం ఓనర్ పత్లావత్ రాజు నాంపల్లి, హైదరాబాద్ అని తెలిపారు. పశువులను, వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

## బెట్టెతండా లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణ**

**గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ పెంపొందించాలి**

**జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , మాజీ సర్పంచ్ మాలోత్ మోతీలాల్ నాయక్**



**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని బెట్టే తండా లో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జై వీర హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. ఉదయం నుంచే తండాలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పూజారి వెంకన్న నేతృత్వంలో పెద్ద ఎత్తున పూజలు భజనలు, హనుమాన్ చాలీసా సంకీర్తనలు, పంచామృ తాభిషేకా లు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , మాజీ సర్పంచ్ మాలోత్ మోతీలాల్ నాయక్, ఎయిర్ పోర్టు అధికారి సోమ్లా నాయక్ ల ఆర్థిక సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హనుమత్ జయంతి సందర్భంగా బెట్టతండా సంపూర్ణంగా ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. ఆయా కార్యక్రమాలలో సజ్జాపురం గ్రామ సర్పంచ్ ఎర్రెడ్ల సైదమ్మ గణపతి రెడ్డి , ఉపసర్పంచ్ బండావత్ కిషన్, వార్డు సభ్యులు మధు శ్రీను నాగేశ్వరరావు శివాజీ నాగేందర్, విక్రమ్, శ్రీను ,సుధీర్ కిషన్ ,రమేష్ సోమ్లా, రమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దండు మల్కాపురం పరిధిలో వ్యక్తి ఆకస్మిక మృతి



**చౌటుప్పల్,మే 12, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ పరిధిలో మంగళవారం అనారోగ్య సమస్యలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. కందగట్ల నిరంజన్ రెడ్డి (36) ఈనెల 12వ తేదీ మంగళవారం ఎప్పటిలాగానే ఉదయం 8:30 సమయంలో అతను కౌలు చేసే మల్కాపురం రెవెన్యూ పరిధిలో గల బుర్ర ప్రభాకర్ రెడ్డి భూమి వద్దకు వెళ్లి గడ్డిమోపు కడుతుండగా అకస్మాత్తుగా కింద పడిపోగా అక్కడ చుట్టుపక్కల ఉన్న కైతపురం గ్రామానికి చెందిన ముద్దం మహిపాల్ అను వ్యక్తి చూసి ఫిర్యాదికి ఫోన్ ద్వారా తెలుపగా ప్రైవేటు కారులో కందకట్ల నిరంజన్ రెడ్డి ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.ఉదయం 10:35 గంటలకు పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి గుండెపోటు వలన కానీ మరే ఇతర ఆరోగ్య సమస్యల వలన కానీ మరణించి ఉండవచ్చు అని అతడి భార్య కందగట్ల నిఖిత అలియాస్ శ్రావణి చౌహన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## అక్రమ రవాణా పై పోలీసుల 24 గంటల ప్రత్యేక నిఘా



**అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల ఏర్పాటు...**

**రహదారులపై 24 గంటలు క్షుణ్ణంగా తనిఖీలు...**

**అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు**

**సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ**

**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :** పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచిందని ఎస్పి నరసింహ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తునట్లు తెలిపారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలించారు. చెక్ పోస్ట్ రికార్డులను పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ సిబ్బంది స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన ననిఘా ఉంచి రాత్రింబవళ్ళు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం సంతలో కొనుగోలు చేసిన పశు వుల రవాణా చేస్తే సంత అధికారులు, పశువుల వైద్యుల అనుమతి పత్రాలు వెంట తీసుకువెళ్ళాలి అన్నారు.ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది, జాతీయ రహదారుల సిబ్బంది ఉన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూరు, క్రైమ్ మిర్రర్:మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చాలామంది బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అన్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీస్ శాఖ వారు బెల్ట్ షాపులపై నిఘా పెట్టాలని, నిర్వహించిన వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించి, బైండోవర్లు చేయాలని అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధులలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ఉదయం 05:00 గంటల నుండి మద్యం సేవించి చాలామంది మద్యానికి బానిసలు అయ్యారని అన్నారు. మద్యానికి బానిస కాకుండా కుటుంబాలు మరియు సమాజం బాగుండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నిత్యం బెల్ట్ షాపుల నివారణకు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి శేఖర్, కలిమికొండ పారిజాత జనార్ధన్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,బుషిపాక వాసు, కటకం రమేష్, కొండ్రెడ్డి మధు, సామ సుజాత యాదవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, సలీమా షరీఫ్, మొగదాల వెంకన్న ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోరుతూ ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేత



క్రైమ్ మిర్రర్ వలిగొండ:2006 సంవత్సరంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని రెండుసార్లు ఫోటోలు తీర్చే విధానం రద్దు చేయాలని ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉపాధి హామీలో పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ,మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వలిగొండ మండల ఎంపీడీవో కి సమ్మె నోటీసు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఈ నెల 15 న చేపట్టే దేశవ్యాప్త జయప్రదంకు సహకరించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టం వల్ల ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం కావడంతో పాటు కూలీలు పనులు చేసేందుకు ముందుకు రారన్నారు,ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను భరించాలని చెప్తున్న ఈ చట్టంలో రాష్ట్ర ప్రభుత్వం భరించకపోతే కూలీలు పనులు లేకుండా ఉండాల్సిన పరిస్థితులు వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన చట్టాన్ని రద్దు చేయాలని ఆత్మ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గుంటూరు,సత్తయ్య,చేగురి నగేష్ లు తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణకు శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ**

**ఏఈవోలు క్షేత్ర స్థాయిలో వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి**

**పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి**


**ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేయాలి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖరీఫ్ సాగు సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు, సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓ) పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, వ్యవసాయ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ -- నార్సింగి ప్రాంతాల్లో 24 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేత

**శంకర్‌పల్లి వద్ద ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో అత్యవసర మరమ్మత్తులు ప్రారంభం**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగా ఏర్పడిన మణికొండ, నేక్నంపూర్, గండిపేట్, నార్సింగి మరియు కోకాపేట్ వార్డుల ప్రజలకు ముఖ్య సమాచారం అందించారు అధికారులు. శంకర్‌పల్లి ప్రాంతంలో 1200 మిల్లీమీటర్ల వ్యాసం గల పీఎస్సీ ప్రధాన తాగునీటి పైప్‌లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడంతో ఆయా ప్రాంతాలకు వచ్చే తాగునీటి సరఫరా తదుపరి 24 గంటల పాటు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు అత్యవసర మరమ్మత్తు బృందాలు వెంటనే పనులు ప్రారంభించాయని, సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరా పునరుద్ధ రించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకోవడంతో పాటు అవసరమైతే ప్రత్యామ్నాయ నీటి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు సహకరించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) నార్సింగి సర్కిల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ బాలాంజనేయ భక్త సమాజం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ ఉషారాణి**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేపట్టి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలు, భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ, శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యువతలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భక్తి, ఐక్యత, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు అభినంద నీయమని తెలిపారు. భక్తులు అందరూ శ్రీ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని శ్రీ బాలాంజనేయ భక్త సమాజం సభ్యులు విజయవంతంగా నిర్వహించారు.

## భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ సంకీర్త్ ఐపీఎస్

**వన మహోత్సవంలో మొక్క నాటి.. బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం**





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖలో వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌తో పాటు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. తదుపరి స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ సంకీర్త్ పేర్కొన్నారు.

## భాగ్యనగర్ అయోధ్యా నాథ్ మందిరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, చాలీసా పారాయణం**



**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** శాస్త్రిపురంలోని అయోధ్యా నాథ్ మందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి మంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం హనుమాన్ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భజన కీర్తనలు, హనుమాన్ చాలీసా పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ ఆంజనేయ స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. భక్తులు "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## మత్స్యాద్రిలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యందు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉ.8.30 ని.లకు శ్రీ ఆంజనేయస్వామి వారికి 108 కలశాలతో అభిషేకం,ఉ.10.30 ని.లకు శ్రీస్వామి వారికి నాగవల్లి దళార్చన ఆకుపుజ అష్టోత్తరం,సింధూరార్చన, ఉ.11.30 ని.లకు శ్రీస్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాలు తదుపరి మ.12.00 గం.లకు మహానివేదన, తీర్థప్రసాద గోష్ఠి అనంతరం భక్తులందరికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వచడమైనదని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికరి అర్చకులు,సిబ్బంది గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ యాదయ్య ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్స్,గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ**



**సంస్థాన్ నారాయణపురం, మే 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ గుడి వద్ద దాచేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, దాచేపల్లి పాండయ్య, ఉమా శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్,బద్దల మురళి యాదవ్, బానోతు కిరణ్ నాయక్, యువజన సంఘాల నాయకులు ఉప్పల నాగరాజు, మొగుదాల ప్రదీప్ గౌడ్ , గంగాపురం సాయి,కొండ నవీన్ గౌడ్, చిలువేరు సాయిబాబా,విడం సాయి కిషోర్ నేత, బద్దం నరేష్ గౌడ్ , కిరణ్ గౌడ్ , ముత్యాల చంద్రకాంత్, మిర్యాల శ్రీహరి, అట్టిపాముల లింగస్వామి, ఉప్పరగొని బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం పుష్కరాల కోసం జిల్లా పోలీసులకు 25 భారీ బ్యారికేడ్లు అందజేత

**ఎంఫీఎల్ కంపెనీ సహకారానికి ఎస్పీ సంకీర్త్ కృతజ్ఞతలు**




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మహాలక్ష్మి ప్రొఫైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులకు 25 భారీ బ్యారికేడ్లు అందజేశారు. సుమారు రూ.2 లక్షల విలువైన ఈ బ్యారికేడ్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కు కంపెనీ ప్రతినిధులు అందించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్టీల్ పైప్స్ సంస్థ అయిన ఎంపీఎల్ కంపెనీ తమ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ సహకారం అందించింది. కంపెనీ బ్రాండింగ్ మేనేజర్ కార్తిక్ గౌడ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు అధికారులకు బ్యారికేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, కాళేశ్వరం పుష్కరాల నిర్వహణలో ప్రజల భద్రతకు ఉపయోగపడే విధంగా సహకారం అందించిన ఎంపీఎల్ కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కంపెనీ మేనేజర్ కార్తిక్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్ కుమార్, ఎంటిఓ ఆర్ఐ పూర్ణచందర్, కంపెనీ ప్రతినిధులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచులతో సమన్వయంతో ముందుకు సాగాలి: డిపీఓ శంకర్ నాయక్





కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంపై మండిపాటు

ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం

కంప్యూటర్ ఆపరేటర్ లు అవకతవకలు జరుగకుండా చూడాలి

పంచాయతీ కార్యదర్శులపై మండిపాటు

నీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అని జిల్లా పంచాయతీ అధికారి మునుగోడు మండల ఇన్చార్జి శంకర్ నాయక్ హెచ్చరించారు.. మునుగోడు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి పనులు, వేసవిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి కే శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి పలు సూచనలు ఇచ్చారు.గ్రామాల్లో నీటికి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు..మనం జీతాలు తీసుకున్నపుడు గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఎందుకు ఇవ్వలేదని మండల ప్రత్యేక అధికారి కరంటోతు శంకర్ నాయక్ మండిపడ్డారు..ప్రతి నెల ఓపెనింగ్ బ్యాలెన్స్ ఎండింగ్ బ్యాలెన్స్ కచ్చితంగా చూపించాలి..ప్రతి ఒక్కరు నెల నెల డిటైల్స్ పెట్టాలి..ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి సర్పంచులను కలుపుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు..గ్రామాల్లో నీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.. కంప్యూటర్ ఆపరేటర్ లు అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్త పడాలి. .ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయన్నారు..నిజమయిన లబ్ధిదారులను గుర్తించి పేర్లు జాబితా చేయాలని సూచించారు.. ఏంఎంపీఓ కేదార్నాథ్,వివిధ శాఖల అధికారులు , సర్పంచులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు ఆరోగ్యమస్తు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మే 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల ఆరోగ్యపరిరక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, 4వ వార్డ్ సభ్యులు సూర పెల్లి వెంకటేష్, పద్మశాలి నాయకులు విడం వెంకటేశం, వంగరి రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్తిపెల్లి యాదయ్య, అందే యాదయ్య, ఉప్పల రాజయ్య, గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్, బానోతు కిరణ్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.


## నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తిపై కేసు నమోదు




**గండిపేట(క్రైం మిర్రర్):** నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తిపై అత్తాపూర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తున్న ఒక వ్యక్తిని గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా అత్తాపూర్ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా ఎలగందల్ గ్రామానికి చెందిన సయ్యద్ రిజ్వాన్ అలీ(28) ఉప్పర్‌పల్లిలో నివాసం ఉంటున్నాడు. అతడు తన హ్యుందాయ్ క్రెటా వాహనానికి ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులను, పోలీసులను తప్పుదోవ పట్టిస్తూ ఎంహెచ్04కేడబ్ల్యు7706 అనే నకిలీ నంబర్‌ప్లేట్‌ను ఉపయోగిస్తున్నాడు. ఆ నంబర్ గల అసలు వాహన యజమాని ముంబై నివసి యశం మనోజ్ పాల్‌రేచాపై అన్యాయంగా చలాన్లు నమోదవుతున్నాయన్నారు. దీనిపై అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ, వేరొకరి నంబర్‌ప్లేట్ లేదా మార్చిన నంబర్ ప్లేట్లను ఉపయోగించడం తీవ్రమైన నేరమని, అటువంటి వారిపై బిఎన్ఎస్, మోటర్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. నకిలీ నంబర్‌ప్లేట్లను గుర్తించేందుకు సిసిటివి నిఘా, ఏఎన్‌పిఆర్ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు

### ప్రతి ఇంటా ఆరు మొక్కలు నాటాలని అవగాహన




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 12:** భూగర్భ జలాల మట్టం పెంపుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం. శేషగిరి శర్మ ప్రజలను కోరారు. మంగళవారం సంచాయ్ జన భాగీదారి కళాజాత బృందం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తుంగపహాడ్, శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడీ బాలకృష్ణ, ఏపీఎం దిలీప్‌లు ఆటపాటల ద్వారా ప్రజలకు సందేశం అందించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తవ్వాలని సూచించారు. గ్రామాల్లో మురుగు కాలువల చివర డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్‌లు నిర్మించడం వల్ల నీటి నిల్వలు మెరుగుపడతాయని వివరించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో కనీసం ఆరు మొక్కలు నాటాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు వినయ్, శ్రీకాంత్‌రెడ్డి, ఏపీఓ సురనాయక్, ఈసీ బి. కళావతి, టెక్నికల్ అసిస్టెంట్లు రేణుక, లాలు, ఫీల్డ్ అసిస్టెంట్ సంపంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### వెలిమినేడు ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు





**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** హనుమాన్ జయంతి సందర్భంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయాన్ని విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు వర్ధిల్లాలని ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పండితులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, కార్యనిర్వాహణాధికారి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు కట్టా ఆశయ, ఆవుల సునీత, వెలిమినేడు ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్, నాయకులు అంతటి నరసింహా గౌడ్, కొంపెల్లి వెంకటరెడ్డి, దేశ బోయిన మల్లమ్మ, గోలి గణేష్, జూనియర్ అసిస్టెంట్ నన్నూరి మల్లారెడ్డి దేవాలయ సిబ్బంది అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రానున్న 15 రోజులు మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లకు అత్యంత కీలకం: జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం మే 12 :** రానున్న 15 రోజులు మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లకు అత్యంత కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న నిల్వలు, లోడింగ్ పరిస్థితులు, గోడౌన్ల అందుబాటు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో సుమారు 9,300 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వలు ఉన్నాయని, లోడింగ్‌లో జాప్యం ఎందుకు జరుగుతోందనే అంశంపై కారణాలను అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. గోడౌన్ల అందుబాటు కోసం బయ్యారం, ములకలపల్లి, కృష్ణసాగర్, దుమ్ముగూడెం, వాజేడు, వెంకటాపురం, కొత్తగూడెం, బంగారుచిలక ప్రాంతాల్లో నిల్వ సదుపాయాలు అందుబాటులో ఉన్నందున త్వరితగతిన లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో ఇల్లందు ప్రాంతంలోని మొక్కజొన్నను గోడౌన్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్క్‌ఫెడ్, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు, రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రవాణా విషయంలో లోడింగ్ కాంట్రాక్టర్లు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ సహకారం కూడా తీసుకోవాలని తెలిపారు. హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కడైనా గోడౌన్ సమస్య తలెత్తితే తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, పాఠశాల భవనాలు ఇతర అనుకూల భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారిని నియమించి, ఆయా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలనలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజూ కొనుగోలు వివరాలను నిరంతరం నివేదికల రూపంలో అందించాలని, కొనుగోలు పూర్తైన వెంటనే 24 గంటల్లో ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదనపు కలెక్టర్, డిసీఎస్‌వో, డీటీవో, డీఎం సివిల్ సప్లై తదితర అధికారులు ప్రతిరోజూ కొనుగోలు, లోడింగ్, అన్‌లోడింగ్, గోడౌన్ల పరిస్థితి, హమాలీల అందుబాటు, గన్నీ బ్యాగుల సరఫరా వంటి అంశాలను పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఎపిలో స్థానిక ఎన్నికల నిర్వహణ

### అధికారులతో సమీక్షించిన ఎన్నికల కమిషనర్

అమరావతి,మే: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల సన్నాహకాలు, ప్రీ-ఎలక్షన్ కార్యకలాపాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలు, అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని ఎస్ఈసీ సమీక్షించారు. ఓటరు జాబితాల సవరణ, రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల పక్రియకు సంబంధించిన అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ప్రీ-ఎలక్షన్ పనులను వేగవంతం చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆలస్యం లేకుండా అన్ని ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటికే రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది.

# విద్యార్థులు లేరు, సిబ్బంది గైర్హాజరు.. విద్యా వారోత్సవాలు పేరుకేనా!?

**విద్యా వారోత్సవాలకు స్పందన కరువు**

**కళాశాలల్లో ప్రిన్సిపల్స్, సిబ్బంది డుమ్మా**

**అర్జిత సెలవుల కోసం మరికొంత మంది హాజరు!**

**FRS హాజరుతో బయటపడుతున్న వాస్తవాలు**

**హాజరు కాని అధ్యాపకులపై చర్యలేమిటి?**



**క్రైమ్ మిర్రర్, ఉమ్మడి నల్లగొండ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యా వారోత్సవాలు నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ సూచించింది. ఈ కార్యక్రమాల కోసం వారంరోజుల షెడ్యూల్‌ను కూడా కమిషనర్ కార్యాలయం విడుదల చేసింది. ప్రతిరోజూ ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కళాశాలలకు ఆదేశాలు వెళ్లాయి. అలాగే ఈ వారోత్సవాల్లో పాల్గొనే అధ్యాపకులు, సిబ్బంది ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఫీ=ూ) ద్వారా తప్పనిసరిగా హాజరు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

**విద్యా వారోత్సవాలకు ప్రిన్సిపాల్స్, అధ్యాపకుల డుమ్మా**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చాలా కళాశాలల్లో పరిస్థితి భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ పలువురు ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది కళాశాలలకు హాజరు కావడం లేదని సమాచారం. కళాశాలల వారీగా ఫీ=ూ హాజరు వివరాలను పరిశీలిస్తే, అసలు విషయాలు బయటపడుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే సిబ్బందికి అర్జిత సెలవులు (జుూం) మంజూరు చేస్తారని సమాచారం ఉన్నప్పటికీ, కొంతమంది మాత్రం వాటిపై ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. కొంతమంది "మాకు సెలవులు అవసరం లేదు" అంటూ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని కళాశాల వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**హాజరుకాని నాన్ టీచింగ్ స్టాఫ్**

ఇక ఈ విద్యా వారోత్సవాల్లో కేవలం అధ్యాపకులే కాకుండా, అధ్యాపకేతర సిబ్బంది కూడా తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, అనేక కళాశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది హాజరు కావడం లేదని సమాచారం. కొన్నిచోట్ల మాత్రం కొద్దిమంది సిబ్బంది మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

మరోవైపు, వేసవి సెలవులు ప్రకటించడంతో చాలా కళాశాలల్లో విద్యార్థుల హాజరు లేకపోవడం కూడా ఈ కార్యక్రమాలపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ హాస్టళ్లు కూడా మూసివేయడంతో విద్యార్థులు కళాశాలలకు రావడం లేదు. దీంతో విద్యా వారోత్సవాలు విద్యార్థుల భాగస్వామ్యం లేకుండానే కేవలం సిబ్బంది స్థాయిలోనే కొనసాగుతున్నాయని చెబుతున్నారు.

**ప్రభుత్వం చర్యలు తీసుకునేనా?**

కొన్ని కళాశాలల్లో ఆసక్తి ఉన్న అధ్యాపకులు మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మిగతావారు గైర్హాజరవుతున్నారని సమాచారం. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని భావిస్తున్న ఈ విద్యా వారోత్సవాల్లో సిబ్బంది నిర్లక్ష్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా గైర్హాజరైన వారిపై ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హాజరు వివరాలను సేకరించి పరిశీలిస్తుందా? లేక పట్టనట్లు వ్యవహరిస్తుందా? అన్నది చూడాలి.

## మోటార్ సైకిల్ డిక్కీ నుంచి 80 వేల చోరీ

**ముంజలు కోసం ఆగి...80 వేలు పోగొట్టుకున్న రైతు**

**పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ పట్టణంలో సుమారు మధ్యాహ్నం సమయంలో రైతు యొక్క మోటార్ సైకిల్ డిక్కీలో నుండి 80 వేల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో అంజలి పురం గ్రామానికి చెందిన కార్లపూడి కాంతారావు అను రైతు తన పంట డబ్బులు యూనియన్ బ్యాంక్ నందు క్రెడిట్ అయినందున అట్టి డబ్బులను డ్రా చేసుకొని తీసుకొని వెళుతూ మార్గ మధ్యలో హుజూర్నగర్ లోని గ్రంథాలయం సమీపంలో తన యొక్క మోటార్ సైకిల్ ఆపి ముంజలుకొంటున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి డిక్కీలో పెట్టినటువంటి డబ్బులు కట్టను 80 వేల రూపాయలను దొంగిలించుకుని పారిపోయాడని ఇట్టి విషయంపై ఫిర్యాదుదారుడు కాంతారావు పోలీస్ స్టేషన్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి జి.రాములు హెడ్ కానిస్టేబుల్ కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## నీట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీ ప్రభుత్వం

**తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ ఘాటు హెచ్చరిక**



**కూకట్ పల్లి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** గత 10 ఏళ్లలో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడం ఇది 89వ సారి..! అయినా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సిగ్గు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోంది. పరీక్షలు నిర్వహించలేని ఎన్ టి ఏ వెంటనే రద్దు చేయాలి" అని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ ఫైర్ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొల్ల జాన్ మాట్లాడుతూ వన్ నేషన్ – వన్ ఎలక్షన్' అంటూ దేశాన్ని మభ్యపెడుతున్న బీజేపీకి... 'వన్ నేషన్ – వన్ ఎగ్జామ్' కూడా సక్రమంగా నిర్వహించే సామర్థ్యం లేదు. విద్యార్థుల కన్నీళ్లు, తల్లిదండ్రుల కష్టాలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు" అని ఆయన మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ స్కామ్ వెనుక ఉన్న వారిని కాపాడితే దేశ యువత మిమ్మల్ని క్షమించదు. డబ్బున్న వాళ్లకే సీట్లు, పేద విద్యార్థులకు అన్యాయం.. ఇదే బీజేపీ విద్యా విధానం" అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికైనా స్పందించాలి. లేదంటే విద్యార్థుల ఆగ్రహం దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుంది" అని గొల్ల జాన్ హెచ్చరించారు.

## పాపిరెడ్డి నగర్‌లోని అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ బస్తి వాసుల ఆగ్రహం

**తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**





**కూకట్ పల్లి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి మండల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తొలగించి నిర్వహకులపై చర్యలు తీసుకివాలని బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి బస్తి వాసులతో కలిసి మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అక్రమ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి విక్రయిస్తూ నీటి సంక్షోభానికి పాల్పడుతున్న వ్యక్తులకు అధికారులు సహకరిస్తునన్నారాని ఆరోపించారు. నీటి వనరులు దోచేస్తూ అక్రమ వ్యాపారం చేస్తూన్న వ్యక్తుల కోసం బస్తి లోని ప్రజలకు నీళ్ల ఇబ్బందులను సృష్టించడం సబబు కాదన్నారు. ఇదే విషయమై గత కొంత కాలంగా వివిధ విభాగాల అధికారులకు వినతులు అందిస్తూ సమస్యను పరిష్కరించాలని బస్తి వాసుల విజ్ఞపులను పక్కనపెట్టి అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు సహకరించడం దురదృష్టకరమన్నారు. నీటి ఎద్దడికి కరణమవుతున్న వ్యక్తులపై స్థానిజ ప్రజాప్రతినిధులు, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా బస్తి వాసుల సమస్యను గుర్తించి భూగర్భ నీటిని తోడేస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్న వాటర్ ప్లాంట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలంటూ తహాశీల్దార్ కార్యాలయం సూపరెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడ్చల్ కోర్టు సంచలన తీర్పు

**బాలుడి హత్య కేసులో విందితులకు ఒకరికి ఉరిశిక్ష, మరొకరికి జీవిత ఖైదు**

**చీటీ డబ్బులు అడిగినందుకు కక్షతో బాలుడి హత్య**





**కూకట్ పల్లి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** బాలుడి హత్య కేసులో సంచలన తీర్పు ఇచ్చిన మేడ్చల్ కోర్ట్. 2023 సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన బాలుడి హత్య కేసులో నిందితులలో ఒకరికి ఉరిశిక్ష మరొకరికి జీవిత ఖైదు విధించిన మేడ్చల్ జిల్లా మూడవ అదనపు మెజిస్ట్రేట్ మండవ వెంకటేశ్వరరావు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జివి రామకృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లావుద్దీన్ కోటిలో వసీంఖాన్ వస్త్ర వ్యాపారం చేసుకుంటూ తన భార్య, కుమారుడు వహీద్ ఖాన్ (8), ఇద్దరు కుమార్తెలతో నివాసం ఉంటున్నాడు. రోజువారి లాగే 20 ఏప్రిల్ 2023రోజున సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇంటికి సమీపంలో మసీదుకు కుమారుడు వహీద్ తో కలిసి ప్రార్థన కోసం వెళ్ళాడు. వహీద్ తనతో ఇంటికి రాకపోవడంతో సాయంత్రం 6 గంటల ప్రాంతం నుండి వెతకడం ప్రారంభించారు. కుమారుడి ఆచూకీ లభించకపోవడంతో సనత్ నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా బస్తీలో నివాసం ఉండే ట్రాన్స్ జెండర్ ఇమ్రాన్ ఖాన్ బాల్ ని హత్య చేసి సమీపంలోని నాలాలో పడేసినట్టుగా గుర్తించారు. వహీద్ కు చాక్లెట్ ఆశ చూపి ఇంట్లోకి పిలిచి తాడుతో గొంతుకు ఉరిబిగించి హత్య చేసి బాలుడి మృతదేహాన్ని ప్లాస్టిక్ సంచిలో చుట్టి స్నేహితుడు రఫీక్ ఆటోలో తరలించి సమీపంలోని దీన్ దయాల్ నగర్ నాలాలో పడేశారు. ప్రత్యక్ష సాక్షులు లేనటువంటి ఈ కేసులో టెక్నికల్ ఇవేడెన్సెస్ సి సి టివి ఫుటజ్, కాల్ డేటా ద్వారానే పోలీసులు నేరస్తులకు శిక్ష పడేలాగా పనిచేశారని పోలీసులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు అభినందించారు. చీటీ డబ్బులు అడిగినందుకే కక్ష పెంచుకొని వాహద్ హత్య చేసినట్టుగా దర్యాప్తులో భాగంగా పోలీసులు గుర్తించారు. వసీం బావమరిది ఆసిమ్ నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ వద్ద ఐదు లక్షల రూపాయల చీటీ వేషాడు, అందుకు గాను నాలుగు లక్షల రూపాయలు ఇవ్వవలసి ఉంది డబ్బులు ఇవ్వాలంటూ వసీం ఇమ్రాన్ ను ఒత్తిడి చేయడంతో కక్ష పెంచుకున్న ఇమ్రాన్ వహీద్ కుమారుడు వహీద్ (8) హత్య చేశాడు. పోలీసులు సరైన ఆధారాలు ప్రవేశపెట్టడంతో మేడ్చల్ జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి మంగళవారం రోజున నిందితులలో మొదటి ముద్దాయి ఇమ్రాన్ ఖాన్ కు ఉరిశిక్ష, మృతదేహాన్ని తరలించడానికి సహాయపడిన రఫీక్ కు జీవిత ఖైదు విధించారు. హత్య గురైన బాలుడు తండ్రి వసీంఖాన్ మాట్లాడుతూ తన కుమారుడిని చంపిన వాడికి సరైన శిక్ష పడింది అంటూ ఇంకా దేశంలో న్యాయవ్యవస్థ బ్రతికే ఉందంటూ, పోలీసు వ్యవస్థకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## శ్రీ బాల ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకుడు తేళ్ల హరికృష్ణ**



**కూకట్ పల్లి, న్యూస్ మే 12 (క్రైమ్ మిర్రర్) :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని కూకట్ పల్లిలోని బగ్ అమీర్ లో ఉన్న శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ నాయకుడు తెల్ల హరికృష్ణ హాజరై విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, రమణ పంతులు బృందం, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడుపై తక్షణ చర్యలు తీసుకోవాలి...**

**జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం...**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**




**చౌటుప్పల్,మే 12, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై నమోదైన కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వలిగొండ రోడ్డులో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... మైనర్ బాలిక కేసులో భగీరథపై పోక్సో చట్టం కింద కేసు నమోదైందని, బాధిత కుటుంబం మూడు నెలల క్రితమే ఫిర్యాదు చేసినప్పటికీ నిందితుడు పై సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేంద్ర మంత్రి కుమారుడు కావడం వల్లనే పోలీసులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారని ఆయన ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానమేనని గుర్తు చేశారు.అధికార ప్రభావంతో కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.బండి సంజయ్ తన కుమారుడిని వెంటనే పోలీసులకు అప్పగించాలని, బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగి , తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమారుడి పై వచ్చిన ఆరోపణలపై తక్షణమే పూర్తిస్థాయి విచారణను జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై కూడా విమర్శలు చేశారు.బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించడంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ కొయ్యడ శేఖర్, ఉదరి యాదయ్య, ఉడుగు మల్లేశం, తాడూరి పరమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఎండి అతర్ పాషా, ఎండి మున్నా, జమీర్, చుక్క యాదయ్య, చేవగోని మహేష్ గౌడ్, జాని యాదవ్, ఊదరి శ్యామ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, నాగరాజు, ఆరుట్ల లింగస్వామి, ఇమ్మడి ఈశ్వర్, ఊదరి రాజేష్,అత్తు, శివ ప్రసాద్, బాలరాజు, అత్తర్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 బుధవారం 13-5-2026

# ఎంజీయూలో కమాండ్ కంట్రోల్ సెంటర్..
# టీజీ ఐసెట్ పరీక్షలపై ప్రత్యేక నిఘా!

- మే 13, 14న టీజీ ఐసెట్ పరీక్షలు..
- టీజీ ఐసెట్ 2026కు భారీ ఏర్పాట్లు
- 69 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ
- ఐసెట్ రాయనున్న 56 వేల మందికి పైగా అభ్యర్థులు
- ఎంజీయూలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు
- ఐసెట్ పరీక్షలపై ప్రత్యేక నిఘా

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ బ్యూరో:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న తెలంగాణ ఐసెట్-2026 పరీక్షలను సజావుగా జరిపేలా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎంజీయూలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం(మే 13న) ఉదయం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుంచి ప్రశ్నాపత్రాలను భద్రత మధ్య పంపిణీ చేయనున్నట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

**మే 13, 14 తేదీల్లో పరీక్షలు**

ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో అడ్మిషన్ కోసం



నిర్వహించే ఐసెట్ 2026ను రెండవ పర్యాయం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. మే 13, 14వ తారీకుల్లో మూడు విడతల్లో నిర్వహించనున్న టీజీ ఐసెట్ కు 56,223 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 30,308 మంది మహిళలు, 25,915 మంది పురుషులు ఉన్నారు. మే 13న మొదటి స్పెషల్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు, రెండవ స్పెషన్ మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:00 వరకు, 14 మే మొదటి సెషన్ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నారు. దివ్యాంగులు మరియు ఉర్దూ విద్యార్థులకు మే 13 మధ్యాహ్నం 2వ సెషన్ లోపరీక్ష నిర్వహించనున్నారు. వారికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలు కూడా కల్పించినట్లు చెప్పారు.

**69 కేంద్రాలలో పరీక్షల నిర్వహణ**

టీజీ ఐసెట్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 16 రీజినల్ కేంద్రాల పరిధిలోని 69 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం సుమారు 100 మంది పరిశీలకులను నియమించారు. ప్రతి కేంద్రంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి ముందే చేరుకోవాలని సూచించారు. మొదటి సెషన్‌కు హాజరయ్యే విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచే కేంద్రాల్లోకి అనుమతిస్తారు. రెండో సెషన్ విద్యార్థులను మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అనుమతిస్తారు. మొదటి సెషన్ విద్యార్థులను ఉదయం 9:45 తర్వాత, రెండో సెషన్ విద్యార్థులను మధ్యాహ్నం 1:45 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆలస్యం కాకుండా ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఐసెట్ కన్వీనర్ ఆచార్య అల్వాల రవి సూచించారు.



## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని సంప్రదించారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన జంగం ప్రశాంత్ తండ్రి బిక్షపతి కి రూ.60,000 రూపాయల చెక్కు, తల్లారి మమత, సురేష్ కి రూ.60,000 చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, విటల్ రెడ్డి, కనకయ్య, అస్లాం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధర్మపురిలో రౌడీ షీటర్ బాగోతం.. కటకటాల్లోకి తోకల గంగాధర్!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ధర్మపురి పోలీసులు మరోసారి నిరూపించారు. వరుస నేరాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ తోకల గంగాధర్ ఆగడాలకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. నేరెళ్ల గ్రామంలో దంపతులపై దాడికి ప్రయత్నించి, బీభత్సం సృష్టించిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అసలేం జరిగిందంటే.. ఈ నెల 8న నేరెళ్ల గ్రామానికి చెందిన సంబేట లక్ష్మి పశువులకు మేత వేసేందుకు వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన తోకల గంగాధర్ (38) బీరు సీసాతో ఆమెను అడ్డుకుని బెదిరింపులకు పాల్పడ్డాడు. భర్త నర్సయ్య సకాలంలో స్పందించి ఆమెను అక్కడి నుంచి తీసుకువెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, అదే రోజు రాత్రి కక్షగట్టిన గంగాధర్, మరో నిందితురాలు తోకల లక్ష్మితో కలిసి గడ్డపారలతో నర్సయ్య పాత ఇంటిపై దాడికి దిగాడు. దంపతులను చంపాలనే ఉద్దేశంతో తలుపులు పగలగొట్టి, ఇంట్లోని కరెంటు మోటార్, స్టాటర్ ఇతర సామగ్రిని ధ్వంసం చేసి బీభత్సం సృష్టించాడు. బాధితుడు నర్సయ్య ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ధర్మపురి పోలీసులు మెరుపు వేగంతో స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గంగాధర్‌పై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని, అతను ఒక రౌడీ షీటర్ అని పోలీసులు తెలిపారు. నిందితుడిని ధర్మపురి ఫస్ట్ క్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు నిందితుడిని జగిత్యాల జైలుకు తరలించారు. చట్టాన్ని అతిక్రమించి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లపై కఠిన నిఘా ఉంటుంది. నేరాలకు పాల్పడితే ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదు" అని ధర్మపురి ఎస్ఐ జి. మహేష్ స్పష్టం చేశారు.

## ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలి

**గోదాములు, దుకాణాల తనిఖీలో ఇంచార్జి ఏడీఏ ఋష్యేంద్రమణి హెచ్చరిక**



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 12: రైతులకు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడీఏ), ఎంఏఓ ఎం. ఋష్యేంద్రమణి సూచించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలోని ఎరువుల గోదాములు, వ్యవసాయ దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (ఎన్‌డీసీఎంఎస్) గోదాము, మల్లిఖార్జున ఆగ్రో కెమికల్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాముల్లో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, నిల్వ వివరాలను తనిఖీ చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించి రీ సర్వే చేయాలి..ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు కోఆర్డినేట్లతో నమోదు చేయాలి**

**రోజుకు ప్రతి బృందం 50 నుండి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలి..సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలి**

**తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చేస్తున్న రీ సర్వే అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం కాకరవాయిలో గ్రామంలో రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ మంగళవారం పరిశీలించి రీసర్వే నిర్వహిస్తున్న అధికారులను కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని, భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల నవీకరణ లక్ష్యంగా రీ సర్వే చేపట్టి, భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు. రైతు వేదికను కేంద్రంగా చేసుకుని అక్కడే కంప్యూటర్ ఏర్పాటు చేసి భూ వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో రీ సర్వే నిర్వహణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్, జీపీవోలు ఉంటారని చెప్పారు. రీ సర్వే ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం విధి విధానాలు అమలు చేయాలని ఆదేశించారు. మొదట ఫారం-6 ఇవ్వాలని, అనంతరం 15 రోజుల గడువు పాటించిన తరువాతే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి ప్రక్రియను గుర్తించి అమలు చేయాలని



సూచించారు. ఇందుకోసం ఎస్ఓపీ సిద్ధం చేసుకుని దశలవారీ విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని తెలిపారు. గ్రామంలోని అన్ని రహదారులు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సంస్థల భూముల వివరాలను కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా పంచనామా చేసి నమోదు చేయాలని సూచించారు. ప్రతి బృందం రోజుకు 50 నుంచి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, ఐదు బృందాలు కలిసి రోజుకు సుమారు 250 నుంచి 300 ఎకరాల వరకు సర్వే నిర్వహించాలని కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే బృందాలు క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ సర్వే నివేదికలు సమర్పించాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ ప్రక్రియ సమాంతరంగా కొనసాగాలని తెలిపారు. ఈ గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ సర్వే ద్వారా ఎవరూ తమ భూమి విస్తీర్ణాన్ని కోల్పోరని స్పష్టం చేశారు. ప్రస్తుతం గ్రామంలో సర్వే నంబర్ల విషయంలో ఉన్న గందరగోళం పూర్తిగా తొలగిపోతుందని, అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే విజయవంతంగా నిర్వహించాలంటే గ్రామ సభలు నిర్వహించడం తప్పనిసరి అని చెప్పారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలందరినీ గ్రామ సభకు ఆహ్వానించాలని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో రీ సర్వే సమయంలో వివిధ సమస్యలు వచ్చే అవకాశముందని, అందుకే ఆర్డీఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కమిటీకి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, కమిటీ ఆమోదించిన తరువాత మాత్రమే సర్వే ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి వివాదాలకు దిగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నక్క శ్రీనివాస్, తహశీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ శీలార్ సాహెబ్ ఎంపీవో ప్రభాకర్ రెడ్డి సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యానికే తొలి ప్రాధాన్యం

**ఐకేపీ కేంద్రాల బియ్యం వేగంగా దించాలి: కలెక్టర్ చంద్రశేఖర్ ..రైతులకు ఇబ్బందులు కలిగిస్తే మిల్లర్లపై కఠిన చర్యలు**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 12:** జిల్లాలో ప్రభుత్వ ఐకేపీ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ముందుగా అన్లోడ్ చేసుకునేలా రైస్‌మిల్లర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. ప్రైవేట్ ధాన్యానికి ప్రాధాన్యం ఇస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద లారీల అన్లోడింగ్ ఆలస్యమవుతోందన్న సమాచారంతో కలెక్టర్ మంగళవారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్‌తో కలిసి మిర్యాలగూడలోని వాగ్దేవి రైస్‌మిల్, మహేశ్వరి పారాబాయిల్డ్ రైస్‌మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాగ్దేవి రైస్‌మిల్లులో ప్రభుత్వ, ప్రైవేట్ ధాన్యం నిల్వలను పరిశీలించిన కలెక్టర్, ముందుగా ఐకేపీ కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసిన తర్వాతే ప్రైవేట్ ధాన్యం తీసుకోవాలని మిల్లు యాజమాన్యానికి ఆదేశించారు. మిల్లుకు వచ్చిన లారీలు 12 గంటల్లోపే అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని చెప్పారు. రాబోయే పది రోజుల పాటు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రైవేట్ ధాన్యం రాకుండా డిండి, అవంతిపురం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు




చేయాలని సూచించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలు పనిచేయాలన్నారు. ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక పోలీసు కానిస్టేబుల్‌తో పాటు అధికారులను నియమించి ధాన్యం అన్లోడింగ్‌ను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనంతరం మహేశ్వరి పారాబాయిల్డ్ రైస్‌మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. మిల్లు గుమాస్తా మాడుగులపల్లి మండలానికి చెందిన ఓ రైతు నుంచి డబ్బులు తీసుకున్నాడన్న ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని తహసీల్దార్ సరోజ పవనిని ఆదేశించారు.

**ఇప్పటివరకు 4.10 లక్షల టన్నుల కొనుగోలు**

మీడియాతో మాట్లాడిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇంకా 2.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 62 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ధాన్యాన్ని త్వరితగతిన సేకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం మిల్లర్లకు బాయిల్డ్ కోటా, మిల్లింగ్ చార్జీల చెల్లింపులు పూర్తి చేసిందని, అందువల్ల మిల్లర్లు కూడా ప్రభుత్వానికి, రైతులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ మాట్లాడుతూ మిల్లులకు వచ్చిన వాహనాలను 12 గంటల్లోపే అన్లోడ్ చేయాలని సూచించారు. ధాన్యం దింపడంలో నిర్లక్ష్యం లేదా ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ధాన్యానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రాంపతినాయక్, తహసీల్దార్ పి. శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.